# బతుకమ్మ

20 అక్టోబర్ 2024

## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



వెయ్యండి నెయ్యి

మన భౌతిక జీవనానికి ఆలంబన అయిన ఆహారంలోను, ఆధ్యాత్మిక జీవితాన్ని సూచించే ధూపదీపనైవేద్యాలలోనే కాదు... వైద్యంలోనూ నెయ్యికి ఉన్న ప్రాశస్త్యం అంతా ఇంతా కాదు. ఎంత చెప్పుకొన్నా తరగని నేతి పురాణాన్ని ఓసారి తల్చుకుందాం!

8

7 ▸ నయా మాల్



14 ▸ సీతాకోక చిలుకలు



16 ▸ కథ..

24 ▸ జాయ సేనాపతి..

కార్వాన్ కబుర్లు

31




హవ్వ!

## పుండుమీద కారం



**వాళ్లు యూట్యూబ్‌లో** కనిపిస్తే చాలు.. కొందరికి దడ! ఆ మాటకొస్తే చాలామందికి వణుకు. మాటలో స్పష్టత ఉన్నా.. వాళ్లు సంధించే ప్రశ్నల్లో అవగాహన రాహిత్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. గుడ్డెద్దు చేలో పడ్డట్టు.. ఈ యాంకర్లంతా, వెటరన్ నటీనటుల జీవితాలపై పడిపోతున్నారు. బతికి చెడ్డవాళ్లే వీళ్ల టార్గెట్. ఇంటినీ, ఇంట్లో వస్తువులనూ, వంటింట్లో మసికొట్టుకుపోయిన గిన్నెలనూ జూమ్ చేస్తూ చూపిస్తుంటారు. ఫలానా సినిమాల్లో హీరోయిన్‌గా చేసి, ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టిన ఈ నటీమణి ఎంత దయనీయ స్థితిలో ఉందో కండ్లకు కడుతుంటారు. ఈ క్రమంలో ఈ యంగ్ యాంకర్లు ఇచ్చే హావభావాలు పుండుమీద కారం చల్లినట్టే అనిపిస్తుంటాయి. 'వీళ్లలా నటిస్తే.. తామింకా లైమ్‌లైట్‌లోనే ఉండేవాళ్లం కదా!' అని ఆ రిటైర్డ్ నటీనటులు అనుకోకుండా ఉండలేరేమో!

యూట్యూబ్ వేదికగా కొందరు యాంకర్లు మంచి ఫాలోయింగే సంపాదిస్తున్నారు. గతంలో సినిమాల్లో చేసి, రిటైర్ అయిన నటీనటులు, టెక్నీషియన్లే వీళ్ల టార్గెట్. వాళ్లయితే తేలిగ్గా ఇంటర్వ్యూ ఇస్తారనే ఆశ వీళ్లది. చాలామంది సినిమా జర్నలిస్టులు కూడా యూట్యూబ్ చానెల్స్ పెట్టుకొని ఇండస్ట్రీని దున్నేస్తున్నారు. పాతతరం నటీనటులను, సాంకేతిక నిపుణులను పలకరించి.. ఈ తరానికీ చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది! కానీ, కొందరు కొత్తగా పుట్టుకొచ్చిన యాంకర్లు వ్యూస్ కొల్లగొట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇందుకోసం పరిధులు దాటి వారి వ్యక్తిగత జీవితాన్ని దయనీయ కోణంలో ఆవిష్కరిస్తున్నారు. 'అయ్యయ్యో.. ఒకప్పుడు ఫలానా హీరోతో స్టెప్పులేసిన ఈ నటీమణి ఎలాంటి గదిలో ఉంటుందో చూడండి!' అంటూ బాధాతప్త హృదయాన్ని ఆవిష్కరిస్తూ కార్యక్రమాన్ని రక్తికట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 'ఏముంది నాయనా! ఏదో జరిగిపోయింది!' అని వాళ్లు తేలిగ్గా కొట్టిపారేస్తే.. ఈ యాంకర్ బాబులకు కంటెంట్ దొరకదు. అందుకే ఆ నటులు మర్చిపోయిన గతాన్ని అరకొర జ్ఞానంతో తవ్వుతూ, మనసును తొలుస్తూ.. వాళ్ల కంట నీరు ఉప్పొంగేలా చేస్తున్నారు. ఆ కన్నీళ్లను క్లోజప్‌లో చూపుతూ.. తెగ వైరల్ చేస్తున్నారు! వీటికి ఉపయోగిస్తున్న థంబ్‌నెయిల్స్ చూస్తే.. ఆ యూట్యూబర్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన నటీనటులు మరింత కుంగిపోయేలా ఉంటున్నాయి. తామున్న స్థితి కన్నా, దాన్ని ఈ యూట్యూబర్లు చూపించిన తీరుకు మరింత బాధపడకుండా వాళ్లు ఉండలేరేమో! హవ్వ!!

■ కోబ్రా


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

ఈ-మెయిల్ : sunmag@ntnews.com